భర్తకు ఏడాది జైలు

బోయినపల్లి, డిసెంబర్6: అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తకు ఏడాది జైలుశిక్షతోపాటు ₹2వేల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతి శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాల్లోకి వెళ్తే.. బోయినపల్లి మండలం తడగొండకు చెందిన మహేందర్‌కు గంగాధర మండలం పిట్టలపల్లికి చెందిన మమతతో 2011లో వివాహమైంది. కొన్నేండ్ల తర్వాత అదనపు కట్నం తేవాలని భార్యను వేధింపులకు గురి చేసేవాడు. 2017లో బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో మమత ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరుపున పీపీ విక్రాంత్ వాదించగా, సీఎంఎస్ ఎస్ఐ రవీందర్‌నాయుడు, కానిస్టేబుళ్లు మధుసూదన్, రాజేంద్రప్రసాద్ సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువుకావడంతో మహేందర్‌కు ఏడాది జైలుశిక్షతో పాటు ₹2వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీఐ తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

కాంగ్రెస్‌ది నియంత పాలన

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్ అప్రజాస్వామికం
- జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట, డిసెంబర్ 6: ప్రజాపాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రాష్ట్రంలో నియంత పాలన చేస్తోందని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మండిపడ్డారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని.. ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని విమర్శించారు. ఈ సందర్భంగా పొత్తూరు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధం వేణు మాట్లాడారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామినీ అమలు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి హామీలు మాటల్లో తప్పా.. ఎక్కడా అమలుకు నోచుకోలేదన్నారు. హామీలు నేరవేర్చేదాకా ప్రభుత్వాన్ని ఎండగడుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా.. భయపడేది లేదన్నారు. ప్రజలకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆపమని హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు పట్నం శ్రీనివాస్, ర్యాగటి రమేశ్, కదురు శేఖర్, బండారి మహేశ్, మహేందర్, సతీశ్, మల్లేశం, రాజయ్య, తిరుపతి, తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు మాట్ల మధు

దాడులు చేయడమే ప్రజాపాలననా?

సిరిసిల్ల రూరల్. డిసెంబర్ 6: ప్రతిపక్షాల మీద దాడులు చేయడమే ప్రజాపాలననా? అని బీఆర్ఎస్ నాయకుడు మాట్ల మధు ప్రశ్నించారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియా దాడుల వెనుక ఎవరున్నారో అందరికీ తెలుసన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం బంజేసుకుంటే బెటర్.. లేదంటే అన్ని రికార్డులు భయటపెడుతామని హెచ్చరించారు. సిరిసిల్ల, తంగళ్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఏం చేస్తున్నారో.. ఏం జరుగుతుందో కేకే మహేందర్‌రెడ్డి తెలుసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా ఓ కాంగ్రెస్ లీడర్ అర్ధరాత్రి పచ్చి బూతులు పోస్టు చేస్తూ అధికార అహంకారాన్ని చూపెడుతున్నాడని విమర్శించారు. ప్రజా క్షేత్రంలో గెలువని వారు.. మమ్మల్ని తిట్టడం సిగ్గుచేటన్నారు. మరోసారి వ్యక్తిగత దూషణలకు దిగితే ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇక్కడ కుర్మ రాజు, శవాన పెల్లి బాలయ్య, అమర్‌రావు, నవీన్‌రెడ్డి, ఎల్లయ్య, తిరుపతి, జీవన్, భరత్, తిరుపతి, శ్రీధర్, అఫ్రోజ్, అంజి ఉన్నారు.

రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ..

చందుర్తి పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

చందుర్తి, డిసెంబర్6: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తోందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ, అలవికాని హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం.. వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇక్కడ చందుర్తి పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు పెగ్గర్ల రమేశ్‌రావు, బత్తుల కమలాకర్ ఉన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

సైన్స్‌ఫెయిర్‌ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి

వేములవాడ, డిసెంబర్ 6: విద్యార్థుల్లో సృజనాత్మకతను వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా మరింత పెంపొందించవచ్చని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇన్‌స్పైయిర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 68ఇన్‌స్పైయిర్ ప్రాజెక్టులు, 400కు పైగా నమూనా ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నామని, జిల్లావ్యాప్తంగా దాదాపు 800కి పైగా విద్యార్థులు, 250మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొంటున్నారని డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేశ్, ఏఎంసీ చైర్మన్ రాజు ఉన్నారు.

మంగళ్లపల్లిలో శివాజీ విగ్రహావిష్కరణ

కోనరావుపేట, డిసెంబర్ 6: మంగళ్లపల్లి గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఇక్కడ నిజామాబాద్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు పాషా, గ్రామశాఖ అధ్యక్షుడు బాదవేని బాలరాజు, ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేశం, నేతలు సురేశ్, శేఖర్, మల్లేశం, శ్రీనివాస్, రెడ్డి, రాజిరెడ్డి ఉన్నారు.

చందుర్తి, డిసెంబర్ 6: ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా శుక్రవారం మూడపల్లిలో డైరీ యూనిట్‌ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఇక్కడ ఏడీఆర్డీవో జీ శ్రీనివాస్, నాన్ ఫామ్ డీపీఏం ఎం సుధారాణి, ఏపీఎం డీ రజిత, సీసీ రామచంద్రం, రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెలకల తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళుర్పిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నేతలు

గంభీరావుపేట: గోరంటాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కొండూరి రవీందర్‌రావు

చందుర్తి: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

ఆదర్శం.. అంబేద్కర్

- జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత వర్ధంతి
- నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్న రాష్ట్రాల ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందనే అంబేద్కర్ ఆలోచన విధానంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ప్రతిఒక్కరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

కలెక్టరేట్: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

కలెక్టరేట్, డిసెంబర్ 6: జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు ఉపేందర్‌రెడ్డి, రాజేశ్వర్, డీఎస్ సీడీవో విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 6: జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్టికల్ 3తోనే తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ ఖ్యాతిని చాటేందుకు గానూ హైదరాబాద్ నడిబొడ్డున 125అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ఏర్పాటు చేవారని కొనియాడారు. ఇక్కడ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, కుంబాల మల్లారెడ్డి, అగ్గి రాములు, మ్యాన రవి, ఎండీ సత్తార్, జక్కుల నాగరాజు, మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, యాదగిరి, మురళీ, మహేందర్, శివ, కల్యాణ్, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 6: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఇక్కడ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రేసు కిషన్, నాయకులు గడ్డం జితేందర్, ఎన్గందుల నర్సింహులు, ఎడ్ల సందీప్, గుండాడి వెంకట్‌రెడ్డి, లింగాల దాసు, రేసు గణేశ్, గడ్డం ఆనందం, బుర్క ధర్మేందర్, పిట్ల రాజు, ఎన్గందుల బాబు, సుదర్శన్ ఉన్నారు.

ఇల్లంతకుంట, డిసెంబర్6: అన్ని గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకొన్నారు. ఇక్కడ అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు తడుకపెల్లి భూమయ్య, నాయకులు భూంపెల్లి రాఘవరెడ్డి, మామిడి సంజీవ్, పసుల వెంకటి, వినయ్, రాజేశం, రాజు, స్వామి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

రుద్రంగి, డిసెంబర్6: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఐక్య సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ నేతలు దేగావత్ తిరుపతి, దయ్యాల కమలాకర్, తర్రె మనోహర్, మంచె రాజేశం, చెప్యాల గణేశ్, కంటె రెడ్డి, ఎర్రం గంగనర్స య్య, తలారి నర్సయ్య, దాసరి గంగారాజం, గండి నారాయణ, దయ్యాల నారాయణ, అల్లూరి సంతోష్‌రెడ్డి, పెద్దులు, లచ్చిరెడ్డి, లింగం, శ్రీనివాస్ ఉన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 6: అంబేద్కర్ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ వర్ధంతిని జరుపుకొన్నారు. అంబేద్కర్ సేవలను కొనాయాడారు. ఇక్కడ ఆయా పార్టీల నేతలు ఉన్నారు.

వీర్నపల్లి, డిసెంబర్ 6: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు గంగధారి నాంపెల్లి, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, నేతలు బోయిని రవి, పాటి దినకర్, మల్లారపు అరుణ్ ఉన్నారు.

వేములవాడ రూరల్, డిసెంబర్ 6: వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు దళిత సంఘాల నాయకులు పాలాభిషేకం చేశారు.

ఆదర్శప్రాయుడు అంబేద్కర్: కొండూరి

గంభీరావుపేట, డిసెంబర్ 6: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనందరికీ ఆదర్శప్రాయుడని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సూచించారు. శుక్రవారం గోరంటాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం, మండల పరిషత్ కార్యాలయం వద్ద అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, ఎంపీడీవో రాజేందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, నాయకులు శంకర్, రాజవీర్, రాజనర్సు, ఎగదండి స్వామి, కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి ఉన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి: విప్

చందుర్తి, డిసెంబర్ 6: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటానికి హలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చెల్కల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, నాయకులు, తదితరులు ఉన్నారు.

అట్రాసిటీ కేసులకు పరిష్కారం చూపాలి

- జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్‌లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

కలెక్టరేట్, డిసెంబర్ 6: అట్రాసిటీ కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించగా, ఎస్పీ అఖిల్ మహజన్‌తో కలిసి హాజరయ్యారు. జిల్లాలో అట్రాసిటీ కేసుల వివరాలు, ప్రస్తుత స్థితిగతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ ట్రైబల్‌శాఖల పరిధిలోని హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో గత నవంబర్ 30నాటికి పెండింగ్‌లో మొత్తం 30 అట్రాసిటీ కేసులు ఉన్నాయని, వీటిపై వారంలోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2016 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 8మర్డర్లు, నాలుగు రేప్ కేసులు, 486అట్రాసిటీ మొత్తం 498 ఎస్సీ, ఎస్టీ కేసుల ఫిర్యాదులు వచ్చాయన్నారు. బాధితులకు రూ.5,64,11,250 పరిహారం మంజూరు చేశామని, మరో రూ.1,76,37,500 పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని వెల్లడించారు. నేరస్తులకు శిక్షపడే విధంగా ఆధారాలను సమర్పించాలన్నారు. అనంతరం జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకటఉపేందర్‌రెడ్డి, రాజేశ్వర్, సెషన్స్ కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాములు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కొమ్ము బాలయ్య, అజ్మీరా తిరుపతి, మెట్ట దేవానంద్, కొత్తపల్లి సుధాకర్, పాసుల బాలరాజ్, ఎన్జీవో సభ్యులు ఆలువాల ఈశ్వర్, డప్పుల అశోక్, సిరిగిరి రామచందర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గం

వేములవాడ రూరల్, డిసెంబర్ 6: జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ఆర్ గ్రాండ్ హోటల్‌లో ఎన్నుకోగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. జిల్లా చైర్మన్‌గా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ప్యాట్రన్‌గా కేకే మహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా చొప్పదండి ప్రకాశ్, జిల్లా అధ్యక్షుడిగా ముస్కు మల్లారెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా బొడ్డు రాములు, కార్యదర్శిగా సింగారపు తిరుపతి, సలహాదారులుగా పీఈటీ మల్లయ్య, కోశాధికారిగా దేవతా ప్రభాకర్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఒలింపిక్ అబ్జర్వర్‌గా సీహెచ్ సంపత్, లక్ష్మీనారాయణ, స్టేట్ అబ్జర్వర్‌గా బుర్ర మల్లేశ్ ఎన్నికయ్యారు. ఇక్కడ సీనియర్ క్రీడాకారులు ముస్తఫా, నాగిరెడ్డి, నారాయణ, గంగన్న, అజయ్‌రెడ్డి, కృష్ణాగౌడ్, మదన్, కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

రాజన్న ఆలయంలో రద్దీ

ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ టౌన్, డిసెంబర్ 6: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం శుక్రవారం రద్దీగా కనిపించింది. వేకువజాము నుంచే భక్తులు పవిత్ర ధర్మగుండంలో స్నానాలు ఆచరించి.. కోడెమొక్కు చెల్లించుకున్నారు. అన్నపూజలు, ఆకులపూజలు, అభిషేక పూజలు, కుంకుమ పూజలు, కల్యాణాల మొక్కులు, సత్యనారాయణ వ్రతాలు, చండీ హోమాలు ఘనంగా నిర్వహించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.9 లక్షల ఆదాయం సమకూరిందని, స్వామివారిని 10వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారన ఆలయ అధికారులు వెల్లడించారు.

జాతీయ స్థాయికి ఎంపిక

గంభీరావుపేట, డిసెంబర్ 6: స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో భాగంగా గజసింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చల్ల సాహితీ (ఎనిమిదో తరగతి) జాతీయ పోటీలకు ఎంపికైందని హెచ్ఎం సోమయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-14 కబడ్డీ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైందని చెప్పారు. ఈ సందర్భంగా సాహితికి ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

గోశాలలో అక్రమాలపై విచారణ జరిపించండి

వేములవాడ, డిసెంబర్ 6: రాజన్న ఆలయ గోశాలలో అక్రమాలపై విచారణ జరిపించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శుక్రవారం వారు ఆలయ పరిపాలన విభాగంలో ఏఈవో శ్రవణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ముక్తి కాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, నాయకులు సాయిభరత్, శివ, చిలుక బాబు, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

వేములవాడ: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, బీఆర్ఎస్ నాయకులు

అరెస్టులు అప్రజాస్వామికం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 6: ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తే అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండిపడ్డారు. అక్రమ అరెస్టులను నిరసిస్తూ చలో హైదరాబాద్ పిలుపు మేరకు తోట ఆగయ్యను ముందస్తు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఎన్ని అరెస్టులు, నిర్బంధాలు పెట్టినా ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆపబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వేములవాడ, డిసెంబర్6: మాజీ మంత్రి హరీశ్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లో మహాధర్నాకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, నాయకులు రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కటకం మల్లేశం, గడ్డం హన్మాండ్లును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చందుర్తి, డిసెంబర్ 6: మల్యాల సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ మహేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రుద్రంగి 33కేవీ ఫీడర్ మరమ్మతుల నేపథ్యంలో మల్యాల సబ్‌స్టేషన్ పరిధిలోని మల్యాల, చెరువుకుంటపల్లిలో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

'పెద్దింటి'కి డాక్టరేట్

అశోక్‌కుమార్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 6 (నమస్తే తెలంగాణ): 'తెలంగాణ వలస కథలు వస్తు శిల్ప వైవిధ్యం' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గానూ ప్రముఖ కథా, రచయిత పెద్దింటి అశోక్‌కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ శుక్రవారం డాక్టరేట్ ప్రకటించింది. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పెద్దింటి అశోక్‌కుమార్ ప్రస్తుతం సిరిసిల్ల అర్బన్ మండలం రాజీవ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. 300కి పైగా కథలు, ఎనిమిది నాటకాలు, పలు సినిమాలకు కథలు, మాటలు, పాటలు రాశారు. ప్రస్తుతం మరిన్ని సినిమాలకు రాస్తున్నారు. జిగిరి నవల 12భారతీయ భాషల్లోకి అనువదించబడ్డాయి. అశోక్‌కు డాక్టరేట్ ప్రకటించడంపై తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రతినిధి రాచర్ల వెంకన్న, ప్రముఖ రచయిత జూకంటి జగన్నాథం, ప్రముఖ కవి, రచయిత విమర్శకుడు గరిపెల్లి అశోక్‌కుమార్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు జూపల్లి నాగేందర్‌రావు, మ్యాన రాంప్రసాద్, గన్నమనేని శ్రీనివాసరావు, నీలి శ్రీనివాస్, మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

పనులు దీర్ఘకాలికంగా ఉపయోగపడాలి: డీఆర్డీవో

సభలో మాట్లాడుతున్న డీఆర్డీవో శేషాద్రి

బోయినపల్లి, డిసెంబర్ 6: ఉపాధిహామీ పథకం కింద చేసే పనులు గ్రామానికి, ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా చేయాలని డీఆర్డీవో శేషాద్రి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూలీలకు పని కల్పించండంతోపాటు గ్రామాలకు పక్కాగా వినియోగం అయ్యే పనులను గుర్తించి చేయాలని సూచించారు. అనంతరం నివేదికల చదివివినిపించారు. కొన్ని పనులు నాణ్యతగా, పక్కాగా జరుగలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తనిఖీ కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ భగవంతరావు, ఎస్‌టీఎం అమ్జద్‌అలీ, ఏపీవో రామారావు, ఎంపీడీవో జయశీల, క్యూసీ నవీన్‌కుమార్, అంబుడ్స్‌మెన్ రాకేశ్, ఏపీవో సబిత, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

పశు వైద్యాధికారిగా రామానుజదాస్

రామానుజదాస్

గంభీరావుపేట, డిసెంబర్ 6: మండల పశు వైద్